పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గురువులతో పూర్వ విద్యార్థులు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 3: ఎన్నాళ్లో వేచిన ఉదయం రానే వచ్చింది .... అన్నట్లుగా చిన్ననా డు చిలిపి పనులతో అల్ల రి తుంటరి పనులు చే స్తూ ఆడుతూ పాడుతూ చదువుకున్న వారంతా ఒకచోట కలుసుకున్నారు. ఆదివారం మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001- 02 వ సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలుసుకుని గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. 22 ఏండ్ల తర్వాత కలుసుకున్న ఒకరి నొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అప్పారావు, సైదయ్యను సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మజహర్ హుస్సేన్, శివ, శ్రవణ్, దివ్య, కృష్ణవేణి పాల్గొన్నారు.

సభ్యులందరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

టూల్‌కిట్లు అందజేస్తున్న ఫెడరేషన్ బాధ్యులు

దుమ్ముగూడెం, నవంబర్ 2: తెలంగాణ ప్రైవేటు టెక్నీషియన్ ఫెడరేషన్‌లో సభ్యులుగా ఉన్న ప్రతిఒక్కరూ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు అన్నారు. ఆదివారం మండలంలోని ములకపాడు సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ అభివృద్ధికి సభ్యులు నెలవారీ సభ్యత్వం కట్టాలన్నారు. అనంతరం భద్రాచలం మహేంద్ర ఎలక్ట్రికల్ యజమాని టూల్ కిట్లు, రూ.2,116 యూనియన్ అందజేశారు. ఉపాధ్యక్షుడు బిల్లాపాటి రాజు, జిల్లా కోశాధికారి ముక్కెర రాంబాబు, సభ్యులు నిట్ట అబ్బులు, పూనెం ప్రభాకర్, ముక్కెర పృథ్వీ, సాంబ, రంజిత్, పుష్పరాజు, రాజు, భద్రం, కమల్, శివ, గోపి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సత్యనారాయణ

చుంచుపల్లి, నవంబరు 3 : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని కొత్తగూడెం రీజనల్ మేనేజర్ ఎం.సత్యనారాయణ అన్నారు. ఆదివారం రుద్రంపూర్‌లోని జయశంకర్ మైదానంలో కొత్తగూడెం రీజనల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, భద్రాచలం, సత్తుపల్లి ఎస్‌బీఐ బ్యాంకులో పనిచేసే వారికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులను 6 జట్లుగా చేసి పోటీలు నిర్వహించారు. పోటీలను రీజనల్ మేనేజర్ ఎం.సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. భద్రాచలం బుల్స్ ఎస్‌బీఐ క్రీడాకారులు బహుమతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రమేశ్, అధికారులు ఖాన్, రుద్రంపూర్ బ్రాంచ్ మేనేజర్ సూరాడ ఈశ్వరరావు, బ్యాంకు అధికారులు సిబ్బంది, సిబ్బంది కుటుంబీకులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు పింఛన్లు ఇవ్వాలి

చండ్రుగొండ, నవంబర్ 3: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇళ్లు, ఇళ్ల స్థలాలతో పాటు, పింఛన్ సౌకర్యం కల్పించాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఆదివారం చండ్రుగొండలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి(చండ్రుగొండ-అన్నపురెడ్డిపల్లి) మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాదె లింగయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్, ఉపాధ్యక్షునిగా వేముల హరీశ్, కోశాధికారిగా ఎస్‌కే అన్వర్, సహాయ కార్యదర్శిగా ఎండీ జాకీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరికూటి వెంకట్రావ్, సభ్యులుగా మోడెం నాగేశ్, భీముడు, శ్రీరాం రమేశ్, శ్రావణ్, గుగులోత్ రమేశ్, ఎండీ బాబు, పోట్రు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా ఎస్‌కే ఉమ్మర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'ప్రజావాణి'కి సకాలంలో హాజరుకావాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 : కలెక్టరేట్‌లో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని కోరారు. ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

బీఎస్పీ కృషితోనే జీతాల చెల్లింపు

పాల్వంచ, నవంబర్ 3 : పాల్వంచలోని స్వచ్ఛభారత్ ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం జీతాలు చెల్లించడం బీఎస్పీ పోరాట ఫలితమేనని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, పౌర సమాజం ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచలోని వర్తకసంఘం కార్యాలయంలో కామేష్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జల్లారపు నాగేశ్వరరావు, రవి గౌడ్, ముత్తయ్య, భాస్కర్, చంద్రశేఖర్, మురళీకృష్ణ, గోపాలకృష్ణ, ఉదయ్, ప్రదీప్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I,GUDAPATI SUNITHA (New Name) D/o GUDAPATI SUNDER RAO R/o H.No. 10-2-176, RAMATALKIES, KOTHAGUDEM have changed my name from THELLAMALLA SUNITHA (old name) to GUDAPATI SUNITHA (New Name) D/o GUDAPATI SUNDER RAO for all purposes.
KMM

★I,THELLAMALLA JOHNSON JESUDASS (New name) S/o THELLAMALLA JAYASHEKAR, R/o H.No. 10-2-176, RAMATALKIES, KOTHAGUDEM have changed my name from REVEREND THELLAMALLA JOHNSON JESUDASS (old name) to THELLAMALLA JOHNSON JESUDASS (new name) S/o THELLAMALLA JAYASHEKAR for all purposes
KMM

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

భక్తులతో 'భద్రాద్రి' కిటకిట

భద్రాచలం: రామాలయంలో క్యూలైన్లో బారులుతీరిన భక్తులు, అశ్వారావుపేట రూరల్: ఇంటిముందు దీపాలు వెలిగిస్తున్న మహిళలు, పర్ణశాల శివాలయంలో..

భద్రాచలం, నవంబర్ 3: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు కావడంతో స్వామిని దర్శించుకునేందుకు దూరప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయంలో క్యూలైన్లలో అధిక సంఖ్యలో భక్తులు బారులుతీరారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో చిన్నపిల్లలతో మహిళలు ఇబ్బందులు పడ్డారు.

శివాలయంలో కార్తీక పూజలు..

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శివాలయంలో భక్తులు ఆదివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. సన్యాసిశర్మ కార్తీక పురాణ ప్రవచనం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు లలిత సహస్రనామ పారాయణం, వాణీరామ్‌తో భక్తి సంగీతం, నాట్యప్రదర్శనతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం కావడంతో మహిళలు అధికసంఖ్యలో ఆలయానికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక పూజలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 3: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వికలాంగుల కాలనీలోని నేపాలీ వారి ఆచారం ప్రకారం దీపాలు వెలిగించి పూజలు చేశారు. వినాయకపురంలోని శ్రీయంత్రరాజసహిత కాళేశ్వరస్వామి, మామిళ్లవారిగూడెంలోని శ్రీమల్లిఖార్జునస్వామి, నారాయణపురంలోని శ్రీకొదండరామాలయం, శ్రీకట్టమైసమ్మ, గుమ్మడవల్లిలోని గంగానమ్మ, ఉట్లపల్లిలోని కనకదుర్గా, శ్రీరంగపురంలో విజయభవానీ, నారంవారిగూడెం కాలనీలోని మేలుముత్తూరు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఇంటి ముందు, ఆలయాల వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు.

పాల్వంచ రూరల్: అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

పర్ణశాల శివాలయంలో..

పర్ణశాల, నవంబర్ 3: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శివాలయంలో కార్తీక మాసం పూజలు ప్రారంభమయ్యాయి. కార్తీక మాసంలో ప్రతీ రోజు ఉదయం శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ మాసంలో శివాలయాల్లో పూజలు చేస్తే నిపుణ్యం కలుగుతుందని పర్ణశాల శివాలయ పంతులు శ్రీనివాసశర్మ తెలిపారు.

పెద్దమ్మతల్లి సన్నిధిలో భక్తుల సందడి

పాల్వంచ రూరల్, నవంబర్ 3 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి కనిపించింది. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అన్నప్రాసన, తలనీలాలు, వాహన పూజలు జరిగాయి. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిగింది. ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై జగిత్యాలకు చెందిన హరికథ కళాకారిణి నాగమణి వారితో 'శ్రీపార్వతి కల్యాణం' హరికథా కాలక్షేపం జరిగింది.

సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న ఏజే రమేశ్

టేకులపల్లి, నవంబర్ 3: టేకులపల్లి మండల కేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పత్తి క్వింటాకు రూ.8వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేశ్, జిల్లా కమిటీ సభ్యుడె రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కుంటల్ల గ్రామపంచాయతీ అందుగులగూడెం గ్రామంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో పత్తి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తేమశాతం పేరుతో ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలో జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, బహిరంగ మార్కెట్లో ఉన్న విధంగా భూముల ధరలు రూ.పదిలక్షలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈసం నర్సింహారావు, కడుదుల వీరన్న, పూనెం స్వామి, కుంజ రమేశ్, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి, ధనసరి వీరస్వామి పాల్గొన్నారు.

మల్లారంలో రెండోరోజూ ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

దమ్మపేట, నవంబర్ 3: మండలంలోని మల్లారంలో వారం రోజుల పాటు నిర్వహించతలపెట్టిన ఎన్ఎస్ఎస్ శిబిరం ఆదివారం రెండో రోజు కొనసాగింది. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త ఎం రాంప్రసాద్ భూసార పరీక్షలకు మట్టి నమూనా సేకరణ, పరీక్షా ఫలితాల విశ్లేషణ, భూసార ఫలితాల ఆధారంగా వివిధ పంటల్లో ఎరువుల యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం పంట పొలాలను సందర్శించి సాగులో ఎదురవుతున్న సమస్యలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త శ్రావణ్‌కుమార్, మల్లారం గ్రామ రైతులు, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం ప్రారంభం

ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జూలూరుపాడు, నవంబర్ 3: మండల కేంద్రం లో కల్లోజి బ్రదర్స్ నిర్మించిన షటిల్ ఇండోర్ స్టేడియాన్ని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సొంత ఖర్చులతో ఇండోర్ స్టేడియం నిర్మించడం అభినందనీయమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ షటిల్ ఇండోర్ స్టేడియాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి, ఎస్సై రాణాప్రతా ప్, కల్లోజి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెస్‌చార్జీల పెంపు పట్ల హర్షం

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థినులు

చుంచుపల్లి, నవంబర్ 3 : గురుకుల వసతిగృహాల్లో మెస్‌చార్జీల పెంపు పట్ల మండలంలోని గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఆదివారం హర్షం వ్యక్తంచేశారు. మెస్‌చార్జీల పెంపు కోసం ఏడాదికాలంగా ఎదురుచూస్తున్నామని, గురుకుల వసతిగృహాల్లో దాదాపు 40శాతం మెస్‌చార్జీల పెంపును ప్రభుత్వం ప్రకటించడంతో మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్పోర్ట్స్ స్కూల్లో క్రీడాకారుల సాధన

సాధన చేస్తున్న క్రీడాకారులు

కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

పాల్వంచ రూరల్, నవంబర్ 3: మండలంలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్లో ముమ్మరంగా క్రీడాకారులు సాధన జరుగుతున్నది. ఈ నెల 5నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రస్థాయి గురుకులాల క్రీడాపోటీలు ఉట్నూర్‌లో జరుగనున్నాయి. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు గత నెల 28వ తేదీ నుంచి కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్లో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఈ నెల మూడో తేదీ వరకు జరుగనున్నది. ఈ క్రీడల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐటీడీఏ పరిధిలో గల పాఠశాలల నుంచి 248 క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరికి 28మంది క్రీడా ఉపాధ్యాయులు క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, ఆర్చరీ, టెన్నికాయిట్, క్యారమ్స్, చెస్, రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్ తదితర క్రీడల్లో తర్ఫీదునిస్తారు. కిన్నెరసానిలో జరిగే బాలుర శిక్షణా శిబిరానికి మరం వెంకటనారాయణ, బొల్లి గోపాల్‌రావు, బాల సుబ్రమణ్యం ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వెంకన్న, హరికృష్ణ, వెంకటనారాయణ, పాపయ్య పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర ఆధ్వర్యంలో వైద్యశిబిరం

మందులు అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

బూర్గంపహాడ్, నవంబర్ 2: ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక ఆధ్వర్యంలో మండలంలోని సారపాక గాంధీనగర్‌లో సత్యసాయి మోడల్ స్కూల్ ఆవరణలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఐటీసీ హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్, జనరల్ మేనేజర్ రాంబాబు 500 మంది ప్రజలకు వైద్యులు విజయ్‌కుమార్, నిఖిల్, అమృత వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర అధ్యక్ష, కార్యదర్శులు డీవీఎం నాయుడు, సాయిరాం, రోటరీ సభ్యులు రంజిత్‌కుమార్, డేవిడ్ ఆలీవర్, కాంట్రాక్టర్లు పాకాల దుర్గాప్రసాద్, బసప్ప రమేష్, తిరుపతి ఏసోబు, మహేశ్‌రెడ్డి, మురళీకృష్ణ, రోటరాక్ట్ ప్రెసిడెంట్ అరవిందన్, సెక్రటరీ చైతన్య, ఉమామహేశ్వర్, మల్లికార్జున్, జగదీష్, పవన్, సాయిబాలాజీ, రాజ్‌కమల్, నవీన్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కనుల పండువగా రామయ్య నిత్య కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 2: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం లో ఆదివారం అంతరాలయం లో మూలవరుల కు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

నూతన ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం, నవంబర్ 3: ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ ఉద్యోగాల్లో నూతనంగా కొలువులు సాధించిన ఉపాధ్యాయు లు నరేశ్‌బాబు, సాయిరాం కృష్ణ, వినోద్‌కృష్ణను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎంపీ కాలనీ యూత్ సభ్యులు ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా తెల్లం మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల ది కీలకపాత్ర అని, విద్యార్థులకు ఉన్నత విద్య బోధించి దేశానికి గొప్ప పౌరులను అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ వాసులు నక్కా ప్రసాద్, రజనీటాప్ రాము, ఎండీ నవాబ్, మల్లెల లోకేశ్, విజ్జగిరి రాజాకిరణ్, విజయ్, ప్రేమ్, బాలరాజు, పాపురాల హరీశ్, పొలిశెట్టి అంజన్‌రావు, తేజ, ఎంపీకాలనీ యువకులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డికి రేగా నివాళి

వెంకటరెడ్డి భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న రేగా కాంతారావు

పినపాక, నవంబర్ 3: మండలంలోని దుగినేపల్లి పంచాయతీ రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అండం వెంకటరెడ్డి (50) అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో పీఏసీఎస్ అధ్యక్షుడు రవి వర్మ, మాజీ ఎంపీటీసీ ఉమాదేవి, బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి భద్రయ్య, కటకం గణేశ్, బత్తుల లక్ష్మీనారాయణ, సాయిని సమ్మయ్య, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, వెంకటరెడ్డి ఉన్నారు.

ఆదివాసీలకు దోమ తెరలు పంపిణీ

ఆళ్లపల్లి, నవంబర్ 3: మండలంలోని అడవిరామవరంలో వలస ఆదివాసీలకు ప్రాణీక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యుడు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో అందజేసిన దోమతెరలను గుండాల సీఐ రవీందర్ ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా, షేక్ అక్రం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూడిదగడ్డలో దుప్పట్లు పంపిణీ

కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 : మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డలో ఉన్న శ్రీ స్నేహలత, సంధ్యలత అనాథ శరణాలయం, వృద్ధాశ్రమానికి మేదరబస్తీలో ఉన్న సర్వజ్ఞాని ప్రార్థనా సహవాసం చర్చి పాస్టర్ కస్తూరి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు అందించారు. ఆశ్రమ నిర్వాహకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీని పూర్తిచేయాలి

బూర్గంపహాడ్, నవంబర్ 2: మండలంలోని సారపాక రాజీవ్‌నగర్‌లోని సాయిరాం స్కూల్ పక్క వీధిలో డ్రైనేజీని అసంపూర్తిగా నిర్మించి వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాలనీవాసులు పంచాయతీ అధికారులను కోరారు. ఆదివారం అసంపూర్తిగా నిర్మించిన డ్రైనేజీ వద్ద కాలనీవాసులు వామపక్ష పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కణితి కృష్ణ, గార్లపాటి శంకర్, ఈశ్వర్, ధర్మయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

బూర్గంపహాడ్, నవంబర్ 2: మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన దారావత్ రమేశ్ ఇటీవల క్రీడలు ఆడుతుండగా కిందపడి మోకాలు వద్ద ఎముక విరిగింది. విషయం తెలుసుకున్న మోరంపల్లిబంజర్‌కు చెందిన చేయూత ట్రస్టు బాధ్యులు ఆదివారం రమేశ్‌కు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ట్రస్టు గౌరవ అధ్యక్షుడు కేవీ వెంకటేశ్వర్లు, సభ్యులు కైపు నాగిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, గాదె నర్సిరెడ్డి, సభ్యులు బాలు, కిషన్, వెంకట్రామిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

26న రగ్‌జోళ్ యాత్ర

టేకులపల్లి, నవంబర్ 3: మండల కేంద్రం నుంచి ఈనెల 26వ తేదీన జరిగే రుగు రగ్ జోళ్ యాత్రను విజయవంతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు సెంట్రల్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్, సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆదివారం టేకులపల్లిలో జిల్లా జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. యాత్ర టేకులపల్లి లోని సేవాఘడ్ సంత్ సేవాలాల్ మహారజ్ టెంపుల్ నుంచి ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు లాలు నాయక్, కిషన్ నాయక్, జబ్బర్‌సింగ్, నవీన్ నాయక్, రవి రాథోడ్, శ్రీను, పుణ్య నాయక్ పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

బూర్గంపహాడ్, నవంబర్ 2: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటలకు మండలంలోని లక్ష్మీపురంలో సీసీఐ గోడౌన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, నవంబర్ 2: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆళ్లపల్లి/గుండాల, నవంబర్ 3: గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో 33కేవీ మామకన్ను ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 7.00నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ ఏఈ జగదీశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు మండలాల్లో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

**నేడు అన్నపురెడ్డిపల్లి, మర్రిగూడెం